# యేసు ఉపమానములు

## ఉపోద్ఘాతము

*తరువాత శిష్యులు వచ్చి - "నీవు ఉపమాన రీతిగా ఎందుకు వారితో మాటలాడు చున్నావు?" అని ఆయనను అడుగగా, ఆయన వారితో ఇట్లనెను - "పరలోక రాజ్యమర్మములు ఎరుగుట మీకు అనుగ్రహింప బడియున్నది గాని వారికి అనుగ్రహింపబడలేదు."* *మత్తయి 13:10,11*

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చి పరలోక రాజ్యమును గూర్చి బోధించెను. ఆయన యూదుల గృహములను దర్శించెను మరియు వారి పండుగలకు హాజరయ్యెను. ఆయన బోధనా పరిచర్య యొక్క యేకైక లక్ష్యమును సాధించుటకు (చేరుకొనుటకు) ప్రతి విధమైన వ్యక్తులతోను కలసి జీవించెను. సమాజము పట్ల ఆయన వైఖరిని బట్టి కొందరు ఆయనను తిండిబోతు, త్రాగుబోతు అని నిందించిరి అయితే, అటువంటి జీవిత విధానమును గూర్చి వారు యేమి తలంచుచున్నారో దానిని యేసు ప్రత్యేకించి పట్టించుకొనలేదు. తన బోధను వారు గ్రహించుట మరియు తను యెక్కడ నుండి వచ్చెనననదియే ఆయనకు కావలసిన అతి ప్రాముఖ్యమైనదై యున్నది. జీవితము యొక్క పరమార్థమును గూర్చి మానవాళి యెదుర్కొంటున్న గొప్ప మర్మమును ఆయన బోధలు ప్రకాశింపజేయునని ఆయనకు తెలియును. దేవుని రాజ్యమును గూర్చి ఉపమానములతో శిష్యులకు బోధించునప్పుడు యేసు ఈ క్రింద పేర్కొన్న నిర్వచనమును వారికి తెలిపెను.

*అయితే మీ కన్నులు చూచుచున్నవి గనుక అవి ధన్యములైనవి, మీ చెవులు వినుచున్నవి గనుక అవి ధన్యములైనవి. అనేక ప్రవక్తలును నీతిమంతులును మీరు చూచువాటిని చూడగోరియు చూడకపోయిరి, మీరు వినువాటిని వినగోరియు వినక పోయిరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.* *మత్తయి 13:16,17*

ఆత్మ సంబంధమైన దేవుని రాజ్యమును గూర్చి యేసు బోధించెను, దానికి విలువ నిచ్చు వారు తప్ప ఎవ్వరు దానిని చూడలేరు. తన తండ్రి రాజ్యము యొక్క మర్మము లను మరియు **దేవుని పట్టణము**లోని నాణ్యతగల జీవితమును వెల్లడిపరచుట అను తన పనిని సాధించుట కొరకు, ప్రజలు అర్థము చేసుకొను దైనందిన జీవితంలో జరుగు సంగతుల నుండి యేసు ఉదహరించి చెప్పెను. ఇట్లు ఉదహరించి చెప్పబడిన వాటినే ఉపమానములు అందురు. యేసు బోధించుటకు ఉపయోగించిన పద్ధతి ఇది మాత్రమే కాదు, గాని ఉపమానములు ఆయన యొక్క ప్రత్యేకమైన బోధనా శైలిగా సామాన్యముగా గుర్తించ బడెను. ఉపమానములను కేవలము మరికొందరు బైబిలు బోధకులు మాత్రమే ఉపయోగించిరి. ఈ క్రింద పేర్కొన్న అంశముల యొక్క ఆత్మ సంబంధమైన అర్థమును గ్రహించుటలో మనకు సహాయము చేయుటకు యేసు ఉపమానములను తెలియజేసెను.

1. యేసు రాజుగా దేవుని రాజ్యము మరియు భౌతిక ఇశ్రాయేలు.
2. రాజ్యము యొక్క విత్తనము (బీజము) మరియు మానవ హృదయములపై దాని యొక్క ప్రభావము.
3. దేవుని పట్ల, మానవుని పట్ల మరియు తన పట్ల దేవుని రాజ్యపౌరుల యొక్క వైఖరులు (గుణ లక్షణములు).
4. లోకమునందు మరియు దేవుని రాజ్యమునందు వున్న ప్రతి ఒక్క మానవునికి దేవుని యొక్క తీర్పు.

ఇవి మన ప్రభువైన యేసుక్రీస్తు చెప్పిన ఉపమానములను గూర్చి చెప్పబడిన పాఠముల యొక్క నాలుగు భాగముల శీర్షికలుగా నున్నవి. యేసు చెప్పిన ఉపమానములను పఠించు ఉద్దేశము కొరకై, ముందు చెప్పబోవు పాఠములకు గల ఉపమానముల యొక్క సంబంధమును రచయిత అవగాహనను అనుసరించి వర్గీ కరించబడెను. ఈ పాఠములు ఉపమానములపై పూర్తి వ్యాఖ్యానముగా నుద్దేశించబడ లేదు. అయితే, ఉపమానములు చెప్పబడిన సందర్భ ములోనే వాటిని ఉపయోగించు నట్లు గట్టి కృషి చేయబడెను. ఇది ఎప్పుడైతే సాధించ బడుతుందో అక్కడ శక్తిగల దేవుని రాజ్యము యొక్క నియమము అర్థము చేసుకోబడును. కాబట్టి యేసు యొక్క దైవికమైన జీవ నియమముపై ప్రతి పాఠము సిద్ధము చేయబడెను.

*'నేను నా నోరు తెరచి ఉపమానరీతిగా బోధించెదను, లోకము పుట్టినది మొదలుకొని మరుగుచేయబడిన సంగతులను తెలియజెప్పెదను' అని ప్రవక్త చెప్పిన మాట నెరవేరునట్లు యేసు ఈ సంగతులన్నిటిని జన సమూహములకు ఉపమానరీతిగా బోధించెను, ఉపమానములేక వారికేమియు బోధించలేదు.* *మత్తయి 13:34,35.*